
ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

2.8.2025
శనివారం Saturday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 57
పేజీలు : 16
Pages : 16
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే

- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

సినిమా పేజీలో



## సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఉపరాష్ట్రపతి ఎన్నికకు
## షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక.. అదేరోజు ఫలితం ప్రకటన

ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి.

04

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం



- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం
- మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో కాంతులు

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రాష్ట్రానికి ఆశాదీపమైంది. దీంతో విద్యుత్తు సరఫరాలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్‌వన్ స్థానంలో నిలువనుంది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో దేశంలో ప్రభుత్వ రంగంలో అతిపెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అవతరించింది. దేశ విద్యుత్ రంగానికి దేశానికి కలికితురాయిగా నిలిచిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ను ప్రభుత్వం జాతికి అంకితం చేసింది. గత ఏడాది డిసెంబర్‌లో సీఎం రేవంత్ రెడ్డి రెండవ యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. మొదటి, రెండో యూనిట్ల నుంచి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో కాంతులు విరజిమ్ముతున్నాయి.

**నల్లగొండ, ఆగస్ట్ 1:** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు.

మిగతా 2 లో



రేవంత్, కేటీఆర్, జగదీష్‌రెడ్డికి
## హైకోర్టులో ఊరట

- కేసులను కొట్టివేసిన ఉన్నత న్యాయ స్థానం

02

## నేను ఏ తప్పు చేయలేదు

- పోలీసుల విచారణలో నమ్రత
- సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ

04

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి



- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీష్ రావు

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవి ష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.



## ఎన్నికల సంఘం అక్రమాలపై అణుబాంబులాంటి ఆధారాలు

ఈసీపై రాహుల్ గాంధీ విమర్శలు

04



## వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

- గొర్రెల పంపిణీ పథకంలో భారీ అవినీతి
- దర్యాప్తులో గుర్తించిన ఈడీ అధికారులు

02



## లంచగొండుల భరతం పట్టండి

- అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి
- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- గత నెలలోనే 22 కేసులు నమోదు
- ఏసీబీ అధికారుల వెల్లడి

ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

02

## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా



- ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

02

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు– తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని.. ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది.. రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు– విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

# సీఎం రేవంత్‌పై కేసు కోట్టివేత

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

# కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై కేసు కొట్టివేత

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ–ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

# నేను ఏ తప్పు చేయలేదు

**పోలీసుల విచారణలో నమ్రత ● సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**



**హైదరాబాద్, ఆగస్ట్ 1:** తెలుగు రాష్ట్రాల్లోసంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసా గుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు– నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు– పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్లో సరోగసి మాటున శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం
- 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం




**నల్లగొండ, ఆగస్ట్ 1:** నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అంకితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

# గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

**దర్యాప్తులో గుర్తించిన ఈడీ అధికారులు**



**హైదరాబాద్, ఆగస్ట్ 1:** తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్‌కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు– సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు– గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు– వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయి/???నికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు– తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

**ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు**
**కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు. ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# లంచగొండుల భరతం పట్టండి

**అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి**
**లంచం అడిగితే సమాచారం ఇవ్వండి**
**గత నెలలోనే 22 కేసులు నమోదు**
**ఏసీబీ అధికారుల వెల్లడి**

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు– తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.






# అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

**ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, ఆగస్ట్ 1:** తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు– మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు. అలా ఎన్‌కౌంటర్ నుంచి బయట పడ్డామని రాజాసింగ్ సంచలన విషయాలు బయటపెట్టారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శుక్రవారం 1 ఆగస్టు 2025 హైదరాబాద్


# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 1:** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుత లేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. ప్రాజెక్టుకు అనుమతి లేదని నారా లోకేశ్ మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు.. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే.. బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు.. సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు



**వికారాబాద్, ఆగస్ట్ 1:** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ




- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు
- వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు. గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు- కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.



# హెచ్ఎంఎస్ నేతతో ఎమ్మెల్సీ కవిత భేటీ

**సింగరేణిలో కలిసి పనిచేసేలా వ్యూహం**

**నల్లనేల నుంచే సమరశంఖం పూరించేందుకు సిద్ధం**

**10న హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి చర్చలు**

**హైదరాబాద్, ఆగస్టు 1:** హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సింగరేణి కార్మిక నేత రియాజ్ అహ్మద్ తో ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ అవడం కలకలం రేపుతోంది. ఈ సమావేశం రహస్యంగా సాగినప్పటికీ దీనికి సంబంధించిన వివరాలు బయటకు పొక్కాయి. రియాజ్ అహ్మద్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో కలుసుకుని సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కుల రక్షణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ జాగృతి సంస్థతో హెచ్ఎంఎస్ కలిసి పని చేసే అంశంపై దృష్టి సారించారు. ఈ విషయమై రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ చర్చలు జరిగిన విషయాన్ని అంగీకరించారు. కవితక్కతో ఇరువురు కలిసి పనిచేసే విషయంలో సానుకూల వాతావరణంలో చర్చించినట్లు చెప్పారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతన సవరణలు, కాంట్రాక్ట్ కార్మికుల పునర్నిర్మాణ హక్కులపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా కవిత కొత్త పార్టీవైపు మొగ్గు చూపుతోందనే ప్రచారం కొనసాగుతోంది. ఈ సమయంలో కవిత తనకు ఆది నుంచీ పట్టున్న సింగరేణిపై దృష్టి సారించారు. ఆమె కొద్ది రోజుల కిందట సింగరేణి జాగృతి పేరిట కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసి, కోఆర్డినేటర్లను కూడా నియమించారు. అదే సమయంలో సింగరేణి కార్మికసంఘ నేతలతో హైదరాబాద్ లో భేటీ అయ్యారు. అయితే, అదే సమయంలో బీఆర్ఎస్ అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి అనుబంధంగానే సింగరేణి జాగృతి కూడా పనిచేస్తుందని కవిత ప్రకటించారు. అయితే, టీబీజీకేఎస్ ఉన్నా కొత్త సంఘాన్ని ఎందుకు స్థాపించారనే ప్రశ్నలు కార్మిక వర్గంలో వెల్లువెత్తాయి. సింగరేణిలో తన పట్టు నిలుపుకుని ముందుకు వెళ్లాలనే ఆలోచనలో భాగంగానే కవిత ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కు లేఖ రాసిన తర్వాత తన మొదటి పర్యటన సింగరేణి ప్రాంతంలో పెట్టుకుని తన వెంట వచ్చేదెవరు..? బలాబలాలు ఇలా అంచనా వేసిన కవిత సింగరేణి నుంచే తాడోపేడో తేల్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హెచ్ఎంఎస్ నేతలతో మంతనాలు చేసి కలిసి పనిచేసేలా వ్యూహం రూపొందిచారు. ఈ నెల 10న హెచ్ఎంఎస్ నేతలు, సింగరేణి జాగృతి నేతలు కలిసి భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నారు.

# సచివాలయ సందర్శకులకు ఈ-పాస్

**హైదరాబాద్,ఆగస్ట్1:** రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంతమంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏయే ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలోసచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు- వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగి పోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటు-న్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

# ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

**దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు • నేడు తీర్పును ప్రకటించే అవకాశం**

**బెంగళూరు,ఆగస్ట్1 :** అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించే వాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు- ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు- తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.


ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక.. అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## సంపాదకీయం



# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం!

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉ ఒడివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు



- ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర
- మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

# నన్స్ అరెస్ట్‌పై కొనసాగుతున్న ఆందోళన

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** ఛత్తీస్‌గఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జులై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్లమెంటు- వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు-, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను వెంటనే విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం ఆగ్రా వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు- అయ్యే డాక్యుమెంట్లు- కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు.




# ఎన్నికల సంఘం అక్రమాలపై అణుబాంబులాంటి ఆధారాలు

### ఈసీపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఈసీ ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఈసీ అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఈసీలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1:** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్‌తో పాటు స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 1 ఆగస్టు 2025 హైదరాబాద్


# 224 పరుగులకు ఆలౌటైన టీమిండియా

## అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్.. 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్




ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్థానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## వరుసగా విఫలమౌతున్న జైస్వాల్



తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్ లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మెత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి. తక్కువ స్కోరు మాత్రమే కాకుండా, ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను ఔట్ చేసిన విధానం కూడా ప్రశ్నలను లేవనెత్తింది. వాస్తవానికి, జైస్వాల్ ఈ సిరీస్‌లోని 9 ఇన్నింగ్స్‌లలోనూ వికెట్ సమర్పించుకున్నాడు. వాటిలో 7 ఇన్నింగ్స్‌లలో అతను అదే లోపానికి బలి అయ్యాడు. నిజానికి, కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన జైస్వాల్, వికెట్ చుట్టూ తిరిగినప్పుడల్లా LBW లేదా స్లిప్‌లో క్యాచ్ అయ్యాడు. దీని అర్థం జైస్వాల్ బలహీనత ఇంగ్లాండ్‌లో బాగా తెలిసింది. అందువల్ల, రాబోయే రోజుల్లో ఈ లోపాన్ని సరిదిద్దడం జైస్వాల్‌కు సవాలుగా ఉంటుంది.

## శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్




లండన్ ఓవల్ టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్?లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్?లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్?లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్?లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్?లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు ఛాన్స్ ఉంది. ఈ సిరీస్?లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్?ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్?కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్?లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్?లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్?లో గిల్?కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్?బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్‌గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్‌మన్ మన్ రికార్డును సమం చేశాడు.




## బుమ్రాపై బీసీసీఐ సీరియస్?

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడిన విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా గురువారం ప్రారంభమైన ఆఖరి టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా దూరంగా ఉన్నాడు. వర్క్‌లోడ్‌లో భాగంగానే అతన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ దూరంగా ఉంచింది. అయితే బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. అన్ని మ్యాచ్‌లు ఆడలేనప్పుడు సిరీస్‌లకు ఎంపిక చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బుమ్రా విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటేనే బుమ్రాను జట్టులోకి తీసుకోవాలని సెలెక్టర్లకు సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.'స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌లు ఎప్పటికప్పుడు ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై అధ్యయనం చేస్తూనే ఉంటారు. బుమ్రా ఫిట్‌గా ఉండటం జట్టుకు కీలకం. వైద్య బృందం పర్యవేక్షించిన తర్వాతే అతన్ని తుది జట్టులో ఆడించడం జరుగుతుంది. అతను అన్ని మ్యాచ్‌లు ఆడగలడని భావిస్తేనే ఏదైనా సిరీస్‌కు ఎంపిక చేయాలనే ఆలోచనలో బీసీసీఐ, సెలెక్షన్ కమిటీ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది.అయితే ఈ వార్తలను టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఖండించాడు. ఇందులో నిజం లేదని చెప్పాడు. 'బుమ్రాపై వస్తున్నవన్నీ తప్పుడు వార్తలే. అతన్ని అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆడించాలని అనుకుంటాం. కానీ అతని శరీరం సహకరించాలి కదా? అతని శరీరానికి గౌరవం ఇవ్వాలి. అందుకే బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను జాగ్రత్తగా పరీక్షిస్తున్నాం. ఇష్టానుసారం ఆడుతానని బుమ్రా ఎప్పుడూ చెప్పలేదు. ఇలాంటి కామెంట్స్ రావడం బాధాకరం. మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని సిరీస్‌కు ముందే చెప్పాడు. ఆ మ్యాచ్‌లు ఏంటో మేనేజ్‌మెంటే నిర్ణయించాలన్నాడు. పరిస్థితులకు అనుగుణంగా మేం నిర్ణయాలు తీసుకున్నాం.'అని డస్కాటే పేర్కొన్నాడు.జస్‌ప్రీత్ బుమ్రా సుదీర్ఘ కాలంగా వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతని విలక్షణమైన బౌలింగ్ శైలి కారణంగా వెన్నుపై అదనపు భారం పడుతోంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు జట్టుకు దూరమైన బుమ్రా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగాడు. ఈ పర్యటనలో కెప్టెన్‌గా జట్టు బౌలింగ్ భారాన్ని ఒక్కడే మోసాడు. ఆ సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో గాయపడిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. మళ్లీ ఐపీఎల్‌తోనే రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌లో బుమ్రా పేస్ దారుణంగా పడిపోయింది. చీల మండ గాయంతో కూడా అతను ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలోనే అతను ఆఖరి మ్యాచ్‌కు దూరమయ్యాడు.




## కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశా

### వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఈ ఓటమి కారణంగా విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఒక్క ఐసీసీ టైటిల్‌ను అందించలేకపోయాడు. అతని సారథ్యంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అతని సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరడం, 2019 వన్డే ప్రపంచకప్ సెమీస్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరింది. కానీ తృటిలో టైటిల్ అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఉత్తమ చిత్రం భగవంత్ కేసరి



## 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రకటన

**హైదరాబాద్:** ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ అవార్డులు, భారతీయ సినిమా రంగంలో విశేష కృషిచేసిన చిత్రాలకు, కళాకారులకు రాష్ట్రపతి చేతుల మీదుగా అందించనున్నారు. 2023 సంవత్సరానికి గాను 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతల వివరాలను కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్ మురుగన్‌కు జ్యూరీకి అందజేశారు. 2023 సంవత్సరంలో రూపొందిన సినిమాల సృజనాత్మకత, వైవిధ్యం, సాంస్కృతిక అంశాల ప్రాముఖ్యత ఆధారంగా జ్యూరీ ఈ అవార్డులను ప్రకటించింది. ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వం, బాలల చిత్రం వంటి అనేక విభాగాల్లో అవార్డులు ఖరారయ్యాయి. జాతీయ ఉత్తమ చలన చిత్రంగా టువెల్త్ ఫెయిల్ అనే చిత్రానికి అవార్డు దక్కింది. ఇద్దరికి జాతీయ ఉత్తమ నటుడి అవార్డు వరించింది. షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే( టువెల్త్ ఫెయిల్) ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే (హిందీ)లో రాణీ ముఖర్జీకి అవార్డు దక్కింది. ఉత్తమ దర్శకత్వంలో ది కేరళ స్టోరీ (హిందీ) సుదీప్తో సేన్ ని అనౌన్స్ చేశారు. ఈ ఏడాది కొన్ని భాషా చిత్రాలు, ప్రాంతీయ సినిమాలు సైతం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషం. నూతన దర్శకుల ప్రతిభకు గుర్తింపు లభించడంతో పాటు, అనుభవజ్ఞుల కృషికి గౌరవం దక్కింది. త్వరలో ఢిల్లీలో జరగబోయే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందజేయనున్నారు. 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ "భగవంత్ కేసరి" కి అవార్డు దక్కగా, హనుమాన్ మూవీకి బెస్ట్ స్టంట్ కోరియోగ్రఫీ నేషనల్ అవార్డు దక్కింది. చిత్రానికి బెస్ట్ యాక్షన్ డైరెక్టర్స్ గా నందు, పృథ్వీ పని చేశారు. ఇక బలగం సినిమాలోని "ఊరు పల్లెటూరు" సాంగ్‌కు నేషనల్ అవార్డు దక్కింది. ఈ గీత రచయిత కాసర్ల శ్యామ్ అవార్డ్ అందుకోనున్నారు. ఉత్తమ్ స్క్రీన్ ప్లే %-% బేబీ (సాయి రాజేష్ నీలం (షేరింగ్), బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్- బేబీ (పివి ఎన్ఎస్ రోహిత్), బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె) %-% గాంధీ తాత చెట్టు, ఉత్తమ చిత్రం యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ గేమింగ్ కామిక్ - హనుమాన్ లని జ్యూరీ సభ్యులు అనౌన్స్ చేశారు.

### మంత్రి కోమటిరెడ్డి హర్షం

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో తెలుగు చిత్ర పరిశ్రమకు ఏడు అవార్డులు లభించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇందులో ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి ఎంపిక కావడం, తెలంగాణలోని పల్లె ఆప్యాయతను కళ్లకు కట్టినట్లు చూపిన బలగం సినిమాలోని పాటలకు కాసర్ల శ్యామ్ కు జాతీయ అవార్డు లభించడం పట్ల మంత్రి వారికి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినీ రంగాన్ని నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. అవార్డులు వరించిన చిత్రాలకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, అవార్డు వచ్చేలా సమష్టి కృషి చేసిన వారి బృందం మొత్తానికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.






## చకచకా పెద్ది మూవీ షూటింగ్

కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తో పాటు ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.




## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన


విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.



## బీచ్‌లో ప్రియాంక చోప్రా లుక్ వైరల్

బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ప్రియాంక చోప్రా గత కొన్ని సంవత్సరాలుగా హాలీవుడ్‌లో వరుస సినిమాలు, సిరీస్‌లు చేస్తున్న విషయం తెల్సిందే. హాలీవుడ్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా ఆఫర్లు దక్కించుకుంటూ, పారితోషికం అందుకుంటున్న ప్రియాంక చోప్రాను అభిమానులు గ్లోబల్ బ్యూటీ అంటూ ముద్దుగా పిలుచుకుంటున్నారు. పేరుకు తగ్గట్లుగానే ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా మొత్తం గ్లోబ్‌లో ఉన్న దేశాలన్నింటిలోనూ గుర్తింపు దక్కించుకుంది. తక్కువ సమయంలోనే హాలీవుడ్‌లో ఎన్నో ప్రాజెక్ట్‌లను చేయడం ద్వారా అక్కడ కూడా టాప్ స్టార్‌గా గుర్తింపు దక్కించుకుంది. కమర్షియల్ సినిమాలతో పాటు నటనకు ఆస్కారం ఉన్న సినిమాలు, సిరీస్‌లు చేయడం ద్వారా ప్రియాంక చోప్రా మంచి గుర్తింపు దక్కించుకుంది. తాజాగా మరోసారి ప్రియాంక చోప్రా బర్త్‌డే కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. ఈసారి భర్త నిక్‌తో పాటు కూతురు మాల్తీ ఉన్న ఫోటోను పీసీ షేర్ చేయడం ద్వారా మరింతగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొదటి నుంచి ప్రియాంక చోప్రా తన కూతురు పోటోలను హైడ్ చేస్తూ వస్తుంది. ఇప్పుడు కూడా మాల్తీ కిందకు చూస్తున్న ఫోటోను మాత్రమే పీసీ షేర్ చేయడం ద్వారా అభిమానులను నిరుత్సాహంకు గురి చేసింది. నిక్ సింగిల్ షార్ట్ మీద ఉ ండగా, ప్రియాంక గ్రీన్ కలర్ బికినీ ధరించి ఉంది. స్టైలిష్ గాగుల్స్‌ను ధరించడం ద్వారా వీరిద్దరూ కట్టిపడేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, వీరిద్దరి జోడీ భలే ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అందాల ప్రణీత స్టైలిష్ షో



కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఏమ్ పిల్లో ఏమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉ ంటారు. తాజాగా మ-రోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ షర్ట్ వేసుకున్న ప్రణీత పై బటన్ తొలగించి మరీ క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ స్టైలిష్ అందాల ఆరబోత ఫోటోలకి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు.

## ఆసక్తికరంగా వచ్చివన వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటీవలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.



Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
2 ఆగస్టు 2025


# జగన్ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళింది

- ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ కు ఇంకా జ్ఞానం రాలేదు..
- పక్క ఆధారాలతోనే లిక్కర్ స్కామ్ లో చెవిరెడ్డి అరెస్టు..
- టెక్నాలజీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్ సి ఎం చంద్రబాబు..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలనను చిత్కారించుకుని 151 ఎమ్మెల్యే సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేసినా ఇంకను జగన్మోహన్ రెడ్డికి జ్ఞానం రాలేదని, జగన్మోహన్ రెడ్డి తన వ్యవహార శైలిని మార్చుకోకపోతే ప్రజలు ఓట్లు కాదు కదా కనీసం రోడ్లమీద కూడా తిరగనివ్వరని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తన స్వగృహంలో తుడా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. అవినీతి పరులను, దొంగలను, సంస్కారం లేని వ్యక్తులను వెనకేసుకొచ్చే జగన్మోహన్ రెడ్డికి ముఖ్యంత్రి చంద్రబాబును, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. ఒక మహిళ శాసనసభ్యురాలని అసభ్యకరంగా మాట్లాడి, వ్యక్తిగతంగా దూషించిన ప్రసన్నకుమార్ రెడ్డిని, ఒక తల్లిని అనరాని మాటలను అని వ్యక్తిగత దూషణలు చేసిన వల్లభనేని వంశీ లను పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ళు ఏమన్నా గాంధీలు నెహ్రూలా అని ఏద్దేవా చేశారు. తన కారు కింద పడి మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించలేని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయిన గంజాయి ముఠా నాయకులను, రౌడీ షీటర్ లను,మదమెక్కి స్త్రీలను అగౌరవంగా మాట్లాడుతున్న సంస్కారం లేని నాయకులను పరామర్శించడం ఏంటని ప్రశ్నించారు. టీ దుకాణాలు మొదలు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు కలెక్షన్లు వసూలు చేశారని ఇవ్వని కంపెనీలను బెదిరించి రాష్ట్రం వదిలి వెళ్ళే విధంగా చేశారని వారి అవినీతిలో జగన్మోహన్ రెడ్డికి కూడా వాటా వెళ్లిందని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు ప్యాలెస్ లో కూర్చొని పరిపాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులకు కూడా తన వ్యవహార శైలిని మార్చుకోకుండా తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఎవరిని వదలం, కేసులు పెడతామంటూ బెదిరించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారికి ఓట్లు వేసే పరిస్థితి ఉండకపోగా రోడ్ల పైన కూడా తిరగనివ్వరని హెచ్చరించారు. దేశంలోని అతిపెద్ద కుంభకోణాలలో ఒకటైన రాష్ట్రంలో జరిగిన లిక్కర్ స్కాం కుంభకోణంలో ప్రజాధనాన్ని వాటాలు వేసుకొని వైసిపి నాయకులు పంచుకున్నారని విమర్శించారు. ప్రతినెలా 500 కోట్లు దోచేశారన్నారు. ఈ లిక్కర్ స్కామ్ లో చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని పక్క ఆధారాలతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆయన పీఏ లు, గన్ మ్యాన్ లు ఎక్కడెక్కడ డబ్బులు తీసుకొచ్చారు ఎక్కడ దాచిపెట్టారు ఎవరెవరికి ఇచ్చారు వారి వాహనాలు ఎక్కడ తిరిగాయి సాటిలైట్ ఆధారాలు సైతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ లు అహర్నిశలు ప్రజా



సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటూ దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులను తీసుకువస్తున్నారని కొనియాడారు. 2014లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేణిగుంట సమీపంలో తీసుకువచ్చిన అనేక కంపెనీలు నేటికీ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. భారతదేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సేవలను అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో మహిళలు, పౌరులు వ్యాపారవేత్తలు అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అయితే జగన్మోహన్ రెడ్డి తన ఉనికి కోసం పరామర్శల పేరుతో తిరుగుతూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇలానే వ్యవహరిస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రి వాకిటి

- వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి
- తల్లి పేరుతో మొక్క నాటిన మంత్రి
- విద్యార్థులో చైతన్యం నింపిన మాటలు
- కన్నతల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తాను



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 1 :** పేట జిల్లాలోని మక్తల్ మండలంలోని సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత. చెట్లు లేనిదే జీవరాశి ఉండదు. చెట్ల వల్లనే మనకు శుద్ధమైన ఆక్సిజన్ లభిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని కాపాడాలి అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా సంగంబండ లో ప్రారంభించిన కన్నతల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమంను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసేందుకు కృషి చేస్తానని మంత్రి గారు తెలిపారు.శుక్రవారం నేను కూడా మా తల్లి శ్రీమతి రాములమ్మ గారి పేరుతో మొక్కను నాటుతున్నాను. మీరు కూడా మీ తల్లుల పేరుతో మొక్కలు నాటి వాటిని రక్షించాలి అని విద్యార్థులకు సూచించారు. అలాగే, సంగంబండ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక రోల్ మోడల్గా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు ఈవిధమైన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీఆర్డీవో, ఎంపీడీవో, ఏపీఓ, ఈసీలు, తహసీల్దార్లు, పంచాయితీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మాజీ ఎంపీపీ డి బిందు మాధవి

- ప్రతి అర్హునికి పెన్షన్ అందజేసే ఆదుకుని ప్రభుత్వం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రపురం ప్రతి అర్హునికి పింఛన్ అందజేసి ఆదుకునే ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన భాగస్వామ్య పింఛన్లను శుక్రవారం నాయకులతో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భర్తలు పింఛన్లు తీసుకుంటూ చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు భార్యలకు భాగస్వామ్య పింఛన్లు సీఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేసే కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల రూ. 4 వేలుకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అర్హులైన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసిందన్నారు. త్వరలో రైతన్నలకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో 92 మందికి స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో పండుగలా టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు భాగస్వామ్య పింఛను మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, కె. సోమశేఖర్, జవ్వాది ప్రకాష్,బి. సోము రాయల్, పి.వెంకటేష్ నాయుడు, ఆకా దేవరాజులు, వై జవహర్ రాయల్, టి వెంకటేష్ రెడ్డి, యోగ యాదవ్, కే మధుసూదన్ రెడ్డి, బొడ్డు శేఖర్ రాయల్, ఏ కుమార్, బత్తుల సురేష్, సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టి.డబ్ల్యూ.జే.ఏ. రాష్ట్ర అధ్యక్షుడిని పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ ను కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ తో కలిసి పరామర్శించారు. అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అలీ నవాబ్ ఇంటికి వెళ్లి సంబంధిత రిపోర్ట్ అన్ని చూసి సమయానికి మందులు వేసుకోవాలి, ఏమి ఇబ్బంది లేదు నేను మళ్ళీ మరొకమారు వచ్చి నీకు కలుస్తాను, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామనిభరోసా ఇచ్చి పరామర్శించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రం లోని అలీ నవాబ్ కు పలు సూచనలు చేశారు. సమయానికి మాత్రలు వేసుకొని వైద్యుల సూచన మేరకు ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, చింతామణి ప్రభు ఉన్నారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**నేటి సాక్షి పటాన్చెరు :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీకి చెందిన బిక్షపతి గత కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు.స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది.ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిక్షపతి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందజేశారు.

# రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా పేటలో నిరసన



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 1:** రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండల కేంద్రంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి తర్వాత కలెక్టర్ ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు పాండు గతప్ప సర్పంచ్ రాములు. హనుమంతు తమ్మప్ప చెన్నయ్య రాములు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్ పల్లి మండల కురుమసంగం అధ్యక్షులు బండమీది వెంకటయ్య గారి ఆధ్వర్యంలో గాజులగూడలో కురుమ సంగం నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. అలాగే సభ్యత్వ నమోదు కూడా పూర్తిచేయడం జరిగింది. గాజులగూడ గ్రామ కురుమ సంఘ అధ్యక్షుడు వై నర్సింలు, వైస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి నర్సింలు, కోశాధికారి ఎమ్ శేఖర్ ఎన్నికయ్యారు. బండమీది వెంకటయ్య మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ కురుమ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ తహసీల్దార్గా ఉదయ్కుమార్




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ తహసీల్దార్గా ఎం.ఉదయ్కుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన నాగార్జున వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులో వెళ్లడంతో జగిత్యాల కలెక్టరేట్లో సూపరింటెండ్గా పని చేస్తున్న ఉదయ్కుమార్ను రాయికల్కు నియమించారు. దాంతో ఆయన విధుల్లో చేరారు. ప్రజల భూ సమస్యలను తన దృష్టికి తెస్తే విచారణ జరిపి పరిష్కారానికి పాటుపడతనని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
శనివారం
2 ఆగస్టు 2025

# హిందీ పండిట్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

SFI మొయినాబాద్ మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్



**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ ) మొయినాబాద్ న్యూస్ :**మొయినాబాద్ మండల పరిధిలోని వెంకటాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి చెడు పదజాలంతో తిట్టడం జరిగింది. ఈ విషయంపై డిఇఓ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గత విద్యా సంవత్సరం విద్యార్థినిల తల్లిదండ్రులు షీ టీం కు ఫిర్యాదు చేయగా వారు కేసు కూడా నమోదు చేశారు అయినా ఆయనలో ఎలాంటి మార్పు లేదు కాబట్టి వెంటనే హిందీ పండిట్ ప్రవీణ్ కుమార్ ను విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

రాయికల్ మండల ప్రత్యేకాధికారి గౌతంరెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :**గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన లబ్దిదారులు పనులను వేగవంతం చేయాలని, ఇందుకు అధికారులు ఎప్పటికప్పుడు లబ్దిదారులను అప్రమత్తం చేయాలని జగిత్యాల జెడ్పి సిఇఓ, రాయికల్ మండల ప్రత్యేకాధికారి గౌతంరెడ్డి సూచించారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన ముగ్గు పోసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్దిదారులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బింగి చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

# రాయికల్ ఐకెపి ఎపిఎంగా నరహరి

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ ఎపిఎంగా పోతు నరహరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎపిఎం రాజేశ్ నిర్మల్ జిల్లాకు బదిలీ కాగ కథలాపూర్లో పని చేస్తున్న నరహరిని రాయికల్ మండలానికి బదిలీ చేయడంతో ఆయన విధుల్లో చేరారు.



# నేడు చేవెళ్లకు మంద కృష్ణ మాదిగ రాక

**నేటి సాక్షి రిపోర్టర్( ఎం సుధాకర్ గౌడ్ ) చేవెళ్ల న్యూస్ :** వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ హామీని నెరవేర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అంటే కొత్త వారికి కూడా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ హాజరు అవుతున్నారు అన్ని కాడిగల్ల ప్రవీణ్ అన్నారు. మధ్యాహ్నం సభ జరుగుతుంది కాబట్టి అన్ని గ్రామాల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపే చేవెళ్ల లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ కు చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.. అందరికీ భోజన సౌకర్యాలు ఉన్నాయి.కావున అన్ని గ్రామాల్లో ఉన్న పెన్షన్ దారులు, పెన్షన్ రాని వాళ్లు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, బోదకాలు బాధితులు, HIV, డయాలసిస్ బాధితులను, చేయూత పరిధిలోకి వచ్చే పెన్షన్ దారులందరూ గ్రామాల్లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో సభకు తరలి రావాలని కోరుతున్నాం.





# కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం

- శంఖంపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** పాకాల వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ,అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం శంఖంపల్లి పంచాయతీలోని ఆగస్టు 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదిన క్రమం తప్పకుండా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు.దానిలో భాగంగా శుక్రవారం శంఖంపల్లి పంచాయతీలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు.పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛను 100% పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని కోరిన ఆయన ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని తెలియజేశారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు వెళ్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని తెలిపిన ఆయన ప్రజా సమస్యలు ఉంటే స్థానిక నాయకుల ద్వారా కానీ మండల నాయకుల ద్వారా కానీ త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ఫొటోతో.. అటెండెన్స్.!!

- చందాయాపల్లి పంచాయతీ కార్యదర్శి నిర్వాకం
- ఆగ్రహించిన జగిత్యాల జిల్లా కలెక్టర్
- సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వులు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** కొందరికి చదివిస్తే..ఉన్న 'మతి పోతుంది' అని ఓ పాత సామెత.! సరిగ్గా ఇలానే ఓ 'పంచాయతీ కార్యదర్శి' తన విధి నిర్వహణలో భాగంగా రోజూవారీ 'హాజరు రిజిస్టర్'లో 'ఫేసియల్ రికగ్నిషన్ యాప్'లో ఏకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో తో అటెండెన్స్ వేసుకుని 'చర్చానీయాంశమయ్యాడు'.! దీనికి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'యుద్ధప్రాతిపాదికన' ఆ ప్రభుత్వ ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.




## వెలుగులోకి వచ్చిందిలా..

ప్రభుత్వ ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా ప్రభుత్వం ఫేషియల్ రికగ్నిషన్ ను తెలంగాణ ప్రభుత్వం 2018లో పంచాయతీ రాజ్ చట్టం 43 ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చింది.ప్రతీ పంచాయతీలో కార్యదర్శి ప్రతీరోజూ ఉదయం 7 గంటలకు హాజరై పారిశుద్ధ్య పనులు దగ్గరుండి నిర్వహించడానికి 'డిఎస్ఆర్-యాప్'ను ప్రవేశపెట్టారు.ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందాయపల్లి పంచాయతీలో కార్యదర్శి గా పనిచేస్తున్న టి.రాజన్న అనే ఉద్యోగి తన అటెండెన్స్ కోసం ఏకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఉపయోగించుకున్నాడు. రోజూ ఒకే ఫోటో పెట్టడంతో అనుమానం వచ్చి తనిఖీలు చేపట్టారు అధికారులు. దీంతో ఆ ఉద్యోగి చేసిన ఘనకార్యం వెలుగుచూసింది.'ఫేషియల్ రికగ్నిషన్- యాప్'లో రేవంత్ రెడ్డి ఫోటోతో ప్రభుత్వ ఉద్యోగి అటెండెన్స్ వేసుకుంటున్నాడు. విధులకు హాజరు కాకుండా యాప్‌లో రేవంత్ రెడ్డి ఫోటో అప్లోడ్ చేశాడు పంచాయతీ కార్యదర్శి రాజన్న.

## వెలుగుచూస్తున్న మరికొందరి లీలలు..

కాగా.. పంచాయతీ కార్యదర్శుల హాజరును పర్యవేక్షించేందుకు మొబైల్ ఫోన్ ద్వారా ప్రభుత్వం ఉపయోగించే యాప్ ను తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా విధులు నిర్వహిస్తున్న గ్రామాల నుండే అటెండెన్స్ నమోదు చేసుకోవాల్సి ఉండగా, కొంత మంది రోజూ ఒకే ఫోటో పెట్టడంతో అనుమానం వచ్చి అధికారులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో జగిత్యాల జిల్లాలో విధులకు హాజరు కాకుండా ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌లో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి అటెండెన్స్ వేసుకుంటున్న ఒక పంచాయతీ కార్యదర్శి నిర్వాకం చూసి షాకయ్యారు అధికారులు.అదేవిధంగా మరి కొందరు కార్యదర్శులు కూడా విధులకు వెళ్లకుండా ఇతరుల సహాయంతో తాము లేకుండానే అటెండెన్స్ నమోదు చేసుకోగా, ఖాళీ కుర్చీల ఫోటోలు పెట్టి అటెండెన్స్ నమోదు చేసుకుంటున్నారని కలెక్టర్ కార్యాలయ అధికారులు గుర్తించారు.ఇలాంటి ఉద్యోగులపై చర్యలు చేపట్టేందుకు విచారణ చేపట్టినట్టు సమాచారం.ముందుగా ముఖ్యమంత్రి ఫోటోను వాడి హాజరువేసుకున్న కార్యదర్శి రాజన్నను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ

ఘనంగా కుంకుమ పూజలు



- అమ్మ వారికి ఒడిబియ్యం సమర్పించిన మహిళలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ):** 'శ్రావణమాసం'లో భాగంగా..మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి. జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఒడిబియ్యం సమర్పించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించిశ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాలయం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, అర్చన, పాంపట్టి సులోచన,రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, ఆనంతుల అంజలి, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. 'ఆపరేషన్ ముస్కాన్' విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా ఈ సంవత్సరం జులై 1 నుండి 31వరకు ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 36 మంది బాలకార్మికులను గుర్తించి 'చైల్డ్ వెల్ఫేర్ కమిటీ' ముందు హాజరుపరచడం జరిగింది.

## బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత : ఎస్పీ

ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
2 ఆగస్టు 2025



# ప్రతి క్రీడాకారుడు 'యాంటీ డ్రగ్స్ వారియర్' గా పనిచేయాలి

- **జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు 'మెగా వాలీబాల్ టోర్నమెంట్'**
- **క్రీడల ద్వారానే 'చెడు వ్యసనాలకు చెక్' జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 'మెగా వాలీబాల్ టోర్నమెంట్'ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.

## క్రీడల ద్వారానే చెడు వ్యసనాలకు చెక్

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ సూచికగా బెలూన్లను గాల్లోకి వదిలి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. జిల్లా పోలీసులకు మరియు యువతకు సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్, సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని ఈరోజు జిల్లా స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన పెంచే ఉద్దేశ్యంతో, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతను సరైన మార్గంలో ఉంచాలనే లక్ష్యంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని అన్నారు. యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని సూచించారు. టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని సూచించారు. యువకులు చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సంపాదించి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## మావంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ..

ఈ సందర్భంగా యువత చే మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉంటామని.. అదేవిధంగా తమ చుట్టుపక్కల ఉండే వారికీ మాదకద్రవ్యాల వినియోగం వాళ్ళ కలిగే అనర్థాల గురించి వివరిస్తామని,జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో ఎస్బీ డిఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ, జగిత్యాల , మెట్ పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు, సైదులు,డిసిఆర్బి,ఎస్బి, సీసీఎస్, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్, శ్రీనివాస మరియు సి.ఐ లు, అనిల్ కుమార్ సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ బాబు,మరియు ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పథకంలో కాంట్రాక్టర్ల దోపిడీ

- **ఆర్డిఓ ఎల్. జీవాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ముజాహిద్**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కాంట్రాక్టర్లు ముడి సరుకుల ధరలు స్వచ్ఛందంగా పెంచి పేద ప్రజలను అప్పుల భారం వైపు నెట్టుతున్నారని.. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మహమ్మద్ ముజాహిద్ ఆర్డిఓ ఎల్. జీవాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తా. స్టీల్. ఇసుక. గుండు ధరలు నియంత్రణ లేకుండా అధికంగా వసూలు కావడం వల్ల బేసిమెంట్ స్థాయికే రూ. 3 లక్షలు వ్యయం అవుతోందని ముజాహిద్ తెలిపారు. థకం ద్వారా కలలు నెరవేర్చుకోవాల్సిన పేదలు. భారీ అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సెక్రటరీ.సమాజ్వాది పార్టీ. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్. సంచార ముస్లిం తెగల సంఘం. అడ్వైజర్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ ఈ దోపిడీపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి. సరుకుల ధరలపై నియంత్రణ విధించాలన్నారు. పేదలకు ఇల్లు కావాలి అప్పుల పాలు కాకూడదు. పథకాన్ని నిజంగా పేదలకు ఉపయోగపడే విధంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ బారి ఎంపీజే ఉపాధ్యక్షులు మొహమ్మద్ నజీబుద్దీన్ యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ కోరుట్ల ప్రెసిడెంట్. మొహమ్మద్ ఆరిఫ్. కూడా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం



- **టీ యు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు**

**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీ యు డబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీ లోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యం

- **ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం సహకరిస్తున్న తీరు అభినందనీయం**
- **చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**చిత్తూరు (ఢిల్లీ) ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధనే లక్ష్యంగా.. ఏపీ కూటమి ఎంపీల బృందం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., ఏ.పీ. సర్వతో ముఖాభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం.., శాఖల వారీగా.., అందిస్తున్న తోడ్పాటు అభినందినీయమని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. ఇదే మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంట్ ను ప్రగతి పథం వైపు అడుగులేయించాలన్నదే తన సంకల్పమన్నారు. ఈ నేపథ్యంలోనే లోకసభలో ఏపీ కూటమి ఎంపీల బృందం తమ వాణిని వినిపిస్తోందన్నారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ, స్పేస్ సిటీ, పోలవరం–బనకచర్ల, హంద్రీనీవాకు సంబంధించిన అంశాలను పార్లమెంటులో లేవనెత్తి.., కార్యరూపం దాల్చేవ్విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు వంటి విషయాలను ఎన్డీఏ సర్కార్ ముందుంచి, ఫలితాలను రాబట్టే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అమరావతి అభివృద్ధికి సహకారం..,, మామిడిరైతుల సమస్యకు పరిష్కారమైన మార్గమైన మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,



మామిడి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, వారి కలను సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎంపీ వివరించారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 1 :**శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్, ఆగస్టు నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 1 :**నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింత కుంట (బద్దు నాయక్ తండా దగ్గర పొలం లో శుక్రవారం ప్రమాద కరంగా కరెంట్ స్తంభం మారింది. మరికల్ విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంట్ సరిచేయాలని తండావాసులు అధికారులను కోరుతున్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై ఆవగహన



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మున్సిపల్ పరిధిలో గల రాయికల్ 2, 8, 9, 10 అంగన్వాడి సెంటర్ లలో ఐసిడిఎస్ జగిత్యాల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై శుక్రవారం ఆవగహన సదస్సు నిర్వహించారు. ఆగస్టు నుండి 7వ తేదీ వరకు జరుగు తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని టీచర్లు, ఆయాలకు ఆవగహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల సందర్భంలోచిన్నారులలకు అక్షరాభ్యాసము నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని, మంర్రుపాలు బిడ్డకు ఔషధం లాగా ఉంటుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది కనుక ఏ ఇతర పదార్థాలు పట్టకుండా ముర్రుపాలు మాత్రమే చిన్నారులకు పట్టాలన్నారు. తల్లిపాలు పట్టే విధానం గురించి తెలుపుతూ తల్లి, బిడ్డల యొక్క శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించిఆవగహన కల్పించారు. గర్భిణీ స్త్రీ గా ఉన్నప్పుడు నమోదైనప్పటినుండి డెలివరీ అయ్యే వరకి ఆ గర్భిణి ప్రతినెల ఒక కిలో బరువు పెరగాలని సూచించారు. డెలివరీ వరకు10 నుండి 12 కిలోల బరువు పెరగాలని, అంగన్వాడీ లో ఇచ్చే అనుబంధ పోషకాహారం ప్రతిరోజు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలను బాలింతలను కోరారు. అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువ మోతాదులో తీసుకోవలెనని చెప్పారు. ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, పద్మ, ఉమాదేవి, ఆశా కార్యకర్త అన్నపూర్ణ, మరియు ఆయమ్మలు సుభద్ర, కమల ప్రీస్కూల్ పిల్లల తల్లులు, గర్భిణీ బాలింతలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శనివారం
2 ఆగస్టు 2025

# భక్తులను అలరించిన కౌరవ పాండవ జననం హరికథ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం ఆగష్టు 01:** మండలంలోని ఎన్ ఆర్ కంపల్లి గ్రామంలో నిర్వహిస్తూ ఉన్న 59వ మహాభారత ఉత్సవాలలో రెండవ రోజు అయిన శక్రవారం జ్యోష్ణ హరికథ భాగవతారిణి కౌరవ పాండవ జననాన్ని చక్కగా గానం చేసి వినిపించారు. వేకువజామున అర్చకులు హరి ఆచారి బృందం ద్రౌపతి మాతతో పాటుగా శ్రీకృష్ణ పంచ పాండవులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు. కర్నాల బావి నుంచి పవిత్ర జలాన్ని పంబలమళంతో సేకరించి అభిషేకం నిర్వహించారు. ధూపదీప నైవేద్యాల సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సర్వ శాంతి హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం మురళి హార్మోనియం, జ్ఞానేంద్ర రెడ్డి తబలా, సాయిరాం వయోలిన్ వాయిద్యాలు వాయిస్తుండగా జ్యోష్ణ భాగవతారిణి వీనులకు విందుగా హరికథ గానం చేశారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి వారు పాండవ కౌరవ జననం ,విద్యాభ్యాసం పౌరాణిక సన్నివేశాలను నాటక రూపంలో ప్రదర్శించారు. మూడు పూటలా చంద్రగిరి మండలం భీమవరం గ్రామానికి చెందిన ఝాన్సీ దినకర్ నాయుడు కుటుంబం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎన్ రమేష్ , ఎం రవి కమార్ గ్రామస్తులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేశారు.

# మాతమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి గ్రామీణ మండలంలోని చిగురువాడ పంచాయతీ కొత్తూరు హరిజనవాడ లో వెలసిన శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తపస్సు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. అమ్మవారికి చిగురువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తమ సొంత నిధులు రూ.50 వేలు పినపెద్ద వెంకటరామయ్య, పెద్దలు జయరామయ్య లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అలాగే ప్రతి సంవత్సరం నిర్వహించే అమ్మవారి కొలుపు ఉత్సవాల్లో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరామయ్య, మల్లీశ్వర్ రెడ్డి, నాగరాజు యాదవ్, మునస్వామి, భాస్కర్ యాదవ్, నరేంద్ర, బాల, రఫీ, రుద్రయ్య, బాబి, హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

# పేటలో శ్రీ వరమహా లక్ష్మీ పూజ



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు, 1 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని అశోక్ నగర్ కాలనీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మలలాంబిక మాత దేవాలయంలో స్థానిక అశోక్ నగర్ వీధికి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీ వం-మహాలక్ష్మి పూజా కార్యక్రమాన్ని దేవాలయంలో అమ్మవారి మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి అక్కడి పూజారి కృష్ణ అమ్మవారి పూజా కార్యక్రమా న్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అశోక్ చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ప్రసాద వితరణ చేశారు . అందరి కుటుంబాలు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ పూజను నిర్వహించారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సమస్యలపై వినతి

- తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు గారికి వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినతిపత్రం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి.రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి డిమాండ్ చేస్తూ. గత నాలుగు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పనితీరు పిల్లలకు కల్పిస్తున్నటువంటి వసతి ,పిల్లలకు ఆహారం దృష్ట్యా ఏ విధంగా పర్యవేక్షణ ఉంది అనేటువంటి వాటిపై పర్యటించి వాటికి సంబంధించినటువంటి వివరాలను అర్జీ రూపేనా తిరుపతి జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు

**డిమాండ్స్:**

1. పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి. 2. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా మరుగుదొడ్లు, బాత్ రూములు నిర్మించాలి. 3. వసతి గృహాల్లోని విద్యార్థులందరికీ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి. హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేయాలి. 4. ప్రతీ హాస్టల్లో నూ పిల్లలకు బెడ్స్, ప్లేట్లు, దుప్పట్లు, గ్లాసులు, ట్రంకు పెట్టెలు ఇవ్వాలి. 5. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలి. 6. సరిపడా సిబ్బందిని నియమించాలి. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. 7. ప్రతీ హాస్టల్ కూ ప్రహరీ గోడ నిర్మించాలి. 8. ప్రతి హాస్టల్ కూ మినరల్ వాటర్ సరఫరా చేయాలి. 9. శిథిలావస్థ లో ఉన్న భవనాలకు మరమ్మతులు చేయాలి. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి. 10. హాస్టళ్ల నిర్వహణ, అభివృద్ధికి నిధులు కేటాయించాలి. ఈ డిమాండ్స్ అన్నిటిని అతి త్వరగా పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా YSR విద్యార్థి విభాగం డిమాండ్ చేస్తా ఉంది. ఈ కార్యక్రమం లో వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యవర్గం మరియు నియోజకవర్గ యూనివర్సిటీ మండల అధ్యక్షులు భాను ప్రకాశ్ రెడ్డి .దినేష్ రెడ్డి . చంగల్ రెడ్డి .ప్రేమ్ కుమార్. జస్వంత్ కుమార్ రెడ్డి . మహమ్మద్ రఫీ.యశ్వంత్ కుమార్ రెడ్డి .హరిబాబు. ముని. వినోద్ కుమార్ .ప్రదీప్ కుమార్ .పార్థసారథి .శేషారెడ్డి .విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు చెక్కుల పంపిణీ



రైతులకు చెక్కుల పంపిణీ

**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 1 :** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న దామర గిద్ద మండలం లింగ రెడ్డి పల్లి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను ప్రభుత్వానికి అప్పజెప్పి ఇవాళ తమ చెక్కులను తీసుకోవడం జరిగింది. 11 మంది రైతులకు 26.5 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కళ అయిన ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయిన వెల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగింది అని అలగే ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఏమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి గారికి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణ పేట ఆర్డిఓ గారు, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి గారు మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి , ఇదప్ప అలగే శ్రీనివాస్ మరియు ఏమ్మెల్యే గారి వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి గారు మరియు పేట యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్ రంజిత్ కుమ్మరి శ్రీనివాస్ ఎస్ వి ఓ మెయిన్ గారు పాల్గొన్నారు.

# ఎవ్వరికీ నష్టం కలగకుండా అందరికీ న్యాయం

- ఎవ్వరికీ నష్టం కలగకుండా అందరికీ న్యాయం జరిగేలా చేస్తాం
- కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నగరంలోని గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఎవ్వరికీ ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడం పై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, దుకాణ దారులతో కమిషనర్ సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు.పలువురు దుకాణదారులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడైతే కూలిపోయే పరిస్థితి ఉందో అక్కడ మరమ్మత్తులు చేయించాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడు తూ హథీరాంజీ మఠం ను ఐఐటి తిరుపతి కి చెందిన నిపుణులు పరిశీలించి రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని 10 జోన్లుగా విభజించడం జరిగిందని అన్నారు. ఇందులో జోన్ 10 మరమ్మతులు చేయాలని, గాంధీ రోడ్డు వైపు, నార్త్ వెస్ట్ కార్నర్లు పడగొట్టి పునర్నిర్మాణం చేయాలని తెలిపారని అన్నారు. ఈ ప్రజాప్రతినిధులు, షాప్ యజమానుల తో సమావేశం నిర్వహించామని అన్నారు. రానున్న వర్షా కాలంలో ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపడతాని అన్నారు. కూల్చివేసిన ప్రాంతంలో ఎవరి షాపులు వారికి కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజాప్రతినిధులు, దుకాణదారులు అభిప్రాయాలను, ఐ ఐ టి నిపుణుల నివేదిక కలెక్టర్ ముందు ఉంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర మఠం ఏ.డి.బాపిరెడ్డి, ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ సురేంద్ర బాబు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీసీపీ ఖాన్, సర్వేయర్లు కోటేశ్వర రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల దివ్యాంగుల మహాసభ విజయవంతం చేయండి



- ఆగస్టు 6న ధర్మపురి రానున్న పద్మ శ్రీ మంద కృష్ణా మాదిగ

**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పగడపల్లి మండల అధ్యక్షులు మోదిపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఆగస్టు 6న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు ధర్మపురి మరియు చొప్పదండి నియోజకవర్గ వృద్ధుల,వికలాంగుల మహా గర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు చిర్ర లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి.ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు కాంతమ్మ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సిపెల్లి వనిత ఉపాధ్యక్షులు దికొండ మహేందర్ ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు బాలే అంజన్న మండల అధ్యక్షులు గొల్లపెల్లి శ్రీధర్ బెదిగం రాజు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు రాచర్ల భూమయ్య బొమ్మ దయాకర్ నాయకులు లింగన్న కుంటాల బాబు ఆరెల్లి నారాయణ ఆర్ ఎల్ స్వామి సంజీవ్ మల్లారపు సురేష్ దప్పు నరసయ్య కోలపురి పోచమ్మ బొమ్మెన లత తదితరులు పాల్గొన్నారు


# స్థానిక ఎన్నికల్లో భాజపా సత్తా చాటుతుంది



**నేటి సాక్షి, మెట్ పల్లి :** రాష్ట్రంలో రాబోయే స్థానిక సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బుద్ధి చెబుతారని బిజెపి రాష్ట్ర నాయకుడు చిట్నేని రఘు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసిందని, వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడదతో పాటు ఇతర సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల్లో బిజెపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండడంతో పోటీ చేసిన ప్రతి చోట గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని అందుకు ఉదాహరణగా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు గమనిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఎంతో ముందు చూపుతో బిజెపి పార్టీని అందరిస్తున్నారని అన్నారు.గ్రామ స్థాయి నాయకులు భాజపా పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని, నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో పసుపు బోర్డు రావడం రైతుల్లో ఆనందం వెల్లులిసిందని రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అటు ప్రజలకు ఇటు రైతులకు అందిస్తామని అన్నారు.స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అత్యధిక స్థానాలు భాజపా స్వాధీనం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్లరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కండక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## అధికారులకు ఫిర్యాదు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 1 :**ఆర్టీసీ కండక్టర్ దౌర్జన్యం ఒక వృద్ధ మహిళ చంపపై కొట్టడం జరిగిన సంఘటన దృశ్య అభం శుభం ఎరగని ఇద్దరు చిన్నపిల్లల్ని ఇద్దరు మహిళలని దామరగిద్ద పోలీస్ స్టేషన్లో రాత్రి 8 గంటలకు దింపడం జరిగినందున విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే నారాయణపేట డిపో మేనేజర్కు ఫిర్యాదు చేయడం జరిగినది విధులు నిర్వహిస్తున్న కండక్టర్ శంకరమ్మ పై చర్య తీసుకోవాలని నారాయణపేట భారతీయ కిసాన్ సంగ్ పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఫిర్యాదు మేరకు డిపో ఉన్నత అధికారులు వెంటనే చర్య తీసుకుంటామని రాత్రి తొమ్మిది గంటలకు హామీ ఇవ్వడం జరిగినది సంఘటన ముఖ్యంగా మద్దూర్ బస్టాండు నందు 6 మంది మహిళలు ఇద్దరూ పిల్లలు బస్సు ఎక్కడం జరిగినది దారిలో టికెట్టు కండక్టర్ శంకరమ్మ అడుగగా ఆధార్ కార్డులు ఇవ్వడం జరిగినది అందులో మూడు ఆధార్ కార్డు చెల్లవు అని తిరిగి టికెట్టు తీసుకోవాలని చెప్పడంతో మూడు టికెట్లు నారాయణపేటకు తీసుకోవడం జరిగినది టికెట్ తీసుకున్న తర్వాత మా ఆధార్ కార్డు మాకు తిరిగి వాపస్ ఇవ్వాలని కండక్టర్ శంకరమ్మని కోరగా అందుకు విపరీతమైన కోపంతో నరసమ్మ పై సికె జుట్టు పట్టుకొని చంపపై కొట్టడం జరిగింది వృద్ధురాలని చూడకుండా చిన్నపిల్లలు ఉన్నారని తెలుసుకో కుండ ఆవేశంలో దామరి యుద్ధ పోలీస్ స్టేషన్లో 8 గంటలకు దించడం జరిగినది పోలీస్ స్టేషన్లో నారాయణపేటకు బస్సు పోవడం జరిగినందున ఆ రాత్రి మహిళాలను పోలీస్ స్టేషన్లో దించడము ఒక మహిళ ఉండి మహిళలకు న్యాయం చేసే స్థితిలో కండక్టర్ కు లేదు ఇదే విషయం కుటుంబ సభ్యులు నారాయణపేటకు బస్సుకు బస్సు వస్తున్నది కాబట్టి ఇక్కడనే మేము తీసుకోవచ్చే వారిమి ఆ రాత్రి దామరగిద్దలో రాత్రి విడవడం వల్ల ప్రజలకు ఎలాంటి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతుంటారు కాబట్టి కండక్టర్ పై తగు చర్య తీసుకుని ఆర్టీసీ నిర్వహించే విధి నిర్వహణ సక్రమంగా లేని కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగే కండక్టర్ శంకరమ్మ పై చర్య తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డిమాండ్ చేస్తున్నారు దామరిగిద్ద ఎస్ ఐ గారు వేరే బస్సు కు మహిళను ఇద్దరు పిల్లలను పంపడం జరిగింది ఇట్టి విషయాన్ని ఈరోజు ఆర్టీసీ సీఐ శ్రీమతి అలివేలు గారికి %ఎం% నగర శాఖ ద్వారా మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు ప్రజల సౌకర్యార్థం ఫిర్యాదు చేయడం జరిగింది అందులో భాగంగా సంఘటన జరిగిన రాత్రి ఫిర్యాదులు ఆకుల వెంకటప్ప నగర అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహకార దర్శి ప్రభు మీస్కిన్, గొడుగు లక్ష్మీనారాయణ, అనవసరం బాల్రెడ్డి, బాపనపల్లి రాము, నగర కార్యదర్శి అంజప్ప యాదవ్, ఉదయము మళ్లీ రావాలి అని ఆర్టీసీ వారు తెలపడం వల్ల ఉదయము మళ్ళీ ఆఫీసు కంప్లైంట్ రిజిస్టర్ లో వ్రాతపూర్వకంగా కండక్టర్ శంకరమ్మ పేరు పైన రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కోశాధికారిపటేల్ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, మాజీ సర్పంచ్ లక్ష్మీపూర్ రామ్మోహన్, తంగో విశ్వనాథరెడ్డి సింగారం నరసింహులు బండ కొండ రవి ఇతర ప్రజలు పాల్గొని ఫిర్యాదు చేయడం జరిగినది కండక్టర్ పై చర్య తీసుకోకపోతే రెండు రోజుల తర్వాత డిపో ముందు ఆందోళన చెయ్యాలని నిర్ణయం జరిగినది ప్రజలకు నిస్వార్థ చే పనిచేయాలి ప్రజల మన్ననలు పొందాలి ప్రజలపై దౌర్జన్యం చేయకూడదు ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలి



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు.1 :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని గన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించి పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల వివరాలు, గైర్హాజరు వివరాలు, వారు పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల హాజరు, విద్య అభ్యాసనపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలపై ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## ఎమ్మెల్యే సత్యం



**నేటి సాక్షి, కొడిమ్యాల ఆగస్టు 01:** శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ని ముఖ్యమంత్రి సహాయనిధి. కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్. పేద ప్రజలకు అండగా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పనిచేస్తుందని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి సంబంధించిన. 18. చెక్కులు. కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. సంబంధించిన 57. చెక్కులను ఎమ్మెల్యే సత్యం చేతుల మీదిగా లబ్ధిదారులకు అందజేశారు. ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి. కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. చెక్కులు ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తాయని. ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ చేరుతాయని ఎమ్మెల్యే సత్యం. తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్. కే డి సి సి బ్యాంక్ చైర్మన్ విన్నవేని రాజనర్సింగరావు, మాజీ కే డి సి చైర్మన్ గుడి మల్లికార్జు రెడ్డి, గోగురి మైపాల్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, వినోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో సరూప, తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ ఐ కరుణాకర్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జనహిత పాదయాత్రలో పాల్గొన్న కేఎల్ఆర్ , డిబిఆర్బి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత.పాదయాత్ర..శ్రమదానం...!! కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌బి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌బి నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుసారథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచెన్నగారి లక్ష్మారెడ్డి , టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి , శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, మార్కెట్ కమిటీ, దేవాలయాల ఛైర్మన్స్, డైరెక్టర్లు మండల, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు...

# ఆర్టీసీల బస్సులు నిలిపివేయడంతో ప్రయాణికుల ఇబ్బందులు

## విద్యార్థులు, ప్రయాణికులు బస్టాండ్ లో రోడ్లమీద బస్సుల కోసం ఎదురుచూపులు



**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 1:**నారాయణపేట జిల్లాలో ప్రైవేట్ ఆర్టీసీ బస్సులన్ని నిలిపివేయడంతో విద్యార్థులు, ప్రజలు బస్సుల కోసం రోడ్లమీద బస్టాండ్ లో వెయిట్ చేయడం జెరుగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ( ఎం.ఎల్)మాస్ లైన్ నారాయణపేట టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహా PDSUజిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఆర్టిసి బస్సులు నిలుపుకోవడంతో విద్యార్థులు ప్రజలు రోడ్లపైన నించున్నారని అన్నారు కాబట్టి వెంటనే ఆర్టిసి బస్సులు నడిపించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే డిపో గేట్ కి తాళాలు ఏస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు సలీం,సచిన్, సాయి, తో పాటు మిగతా నాయకులు పాల్గోగొన్నారు.

# నిరుపేద కుటుంబంకు బియ్యం పంపిణీ



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) ఆగష్టు 01 :**పేదలకు సేవా కార్యక్రమాలు చేసే వారిని ప్రోత్సహిస్తే మరిన్ని కార్యక్రమాలు చేపడతారని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఎంవిరాజుపాలెం లోని ఒక నిరుపేద కుటుంబంకు 10 కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం,నిత్యావసర సరుకులు, దుప్పట్లు,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా, షేక్ బాష,ఇబ్రహీం, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, వంశీకృష్ణ, షేక్ బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శనివారం
2 ఆగస్టు 2025


# ఉట్కూరు మండలంలో సంక్షేమ పథకాల పంపిణీ

- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం- మంత్రి వాకిటి శ్రీహరి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు,1:** పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, మరియు కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన గ్రామీణ పేద ప్రజలకు ఆశావహమైన భవిష్యత్తు నెలకొంటోంది. ముఖ్యంగా గృహ భద్రత, ఆహార భద్రత, మరియు వివాహ సహాయం వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం అమలవుతోంది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు గృహ కల్పన, రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత, కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడంలో ప్రభుత్వం కట్టుబాటుతో ఉందని మంత్రి స్పష్టం చేశారు.లబ్ధిదారులకు చెక్కులు, ప్రొసీడింగ్స్, మరియు కార్డులను మంత్రి గారు స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను , మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండుతున్న పొలాలు

కంటతడి పెడుతున్న రైతున్న



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపెల్లి మండల కేంద్రం లోని చుట్టు పక్కల గ్రామాల పంట పొలాలకు నీరు అందక వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.వర్ష కాలపు పంటలకు రైతులు ముందే అత్యధిక మొత్తం లో పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశారు కానీ అనుకున్నట్టుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయి. మండలంలోని లింగపూర్ గ్రామానికి చెందిన యువ రైతు కాశెట్టి బాలరాజ్ తనకు ఉన్న ఎకరం నర భూమిలో వరి సాగుచేస్తాడు. వర్షాలు లేక లేక వరిపొలం ఎండుతున్నది అని తన గోడు నేటి సాక్షి కి వెళ్ళబోసుకున్నాడు.

## బీసీ కమ్యూనిటీ కాంప్లెక్స్ ని నిర్మించండి

సరూర్ నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

హెచ్ఎండిఏ కమిషనర్ స్వరూప్ రాజ్ కి వినతి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మాజీ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ బీసీ సామాజిక ఆర్థిక అభివృద్ధికి సరూర్నగర్లో కొత్తపేట ఓల్డ్ కోర్టు స్థలం వద్ద బీసీ కమ్యూనిటీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని.. హెచ్ఎండిఏ కమిషనర్ స్వరూప్ రాజ్ కి వినతి పత్రం అందించి బీసీ సోదరులకు స్వయం ఉపాధికి మార్గం చూపాలని ఆకుల శ్రీవాణి కోరడం జరిగింది

## 61వ రోజున 100 రోజుల కార్యాచరణ



**నేటి సాక్షి జిన్నారం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 61వ రోజున 100 రోజుల కార్యాచరణ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్,కమీషనర్, కిషన్ మున్సిపాలిటీ పరిధి లోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించడం జరిగింది.కాలనీ వాసులకు తడి పొడి చెత్త పై అవగాహన, స్వచ్ఛ్ ఆటో చెత్త స్వీకరణ పరిశీలంచటం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాలనీ ప్రజలకు వర్షాకాలపు సీసనల్ వ్యాధులను అరికట్టడానికి అవసరమైన అవగాహన కల్పించటం జరిగింది.మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ ద్వారా చేయబడతున్న భువన్ సర్వే జియో ట్యాగింగ్ సర్వే పనులు పర్యవేక్షించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్.బి.కిషన్, మునిసిపల్ సిబ్బంది, పాల్గొనడం జరిగినది.

# అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలి




- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలి

**నేటిసాక్షి, కొడిమ్యాల :** ఆగస్టు 01:శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ హెడ్ శ్రీలత, భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ. ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన ","ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొడిమ్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. అలాగే ఖాతాదారులందరూ ఈ కేవైసీ, రీ కేవైసీ కేవలం బ్రాంచిలో మాత్రమే చేసుకోవాలని వాట్సప్ లాంటి వివిధ సోషల్ మీడియా లో వచ్చే లింకులను నమ్మి ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్ ఏబిడి హెడ్ వైభవ్ సిసోడియా, యూబీఐ మేనేజర్ సంజీవ్ కుమార్, టిజిబి మేనేజర్ సురేష్, ఎఫ్ఎల్సీ మధు సూదన్, ఫీల్డ్ ఆఫీసర్ గజానన్, సెర్ప్ సిసిలు వీరకుమార్, మంగ, స్వరూప, గోల్డ్ అప్రైజర్ స్వామి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ స్థానంలో నిలిచిన కర్లపాలెం పోలీస్ స్టేషన్

- కర్లపాలెం పోలీస్ స్టేషన్ కు రెడ్ క్రాస్ అభినందనలు
- కర్లపాలెం ఎస్సై రవీంద్ర కు ఘన సన్మానం
- సన్మానించిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



**నేటి సాక్షి ప్రతినిధి బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** బాపట్ల జిల్లాలో కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు స్థానిక ఎస్ఐ రవీంద్ర ని అభినందించారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ శాంతియుతమైన సమాజము, ఆరోగ్యవంతమైన సమాజానికి రెడ్ క్రాస్ కృషి చేస్తుందని, అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుటలోనూ, దోపిడీ సొమ్ము రికవరీ లోను కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఆదర్శంగా నిలిచిన అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రవీంద్ర ని రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎం. పరమానంద కుమార్, పి. ధనుంజయ రావు, బి రాజేష్ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్




**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా(బాపట్ల టౌన్) ఆగష్టు 01:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, అధికనిధులు కేటాయించి రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో జరుగుతున్న సారథ్యం కార్యక్రమం పై ఆయన వివరించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ మాట్లాడుతూ యువ నాయకుడు పివిఎన్ మాధవ్ ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసుకోవడం శుభ పరిమాణం అన్నారు. ఆయన నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడంతో పాటు నూతన ఉత్తేజానికి నిదర్శంగా పనిచేస్తున్నారన్నారు. సారధ్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఆరో తారీకు రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల కు వస్తున్నారని, దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలను, ప్రముఖుల కుటుంబాలను పరామర్శిస్తారు అన్నారు. పెద్ద ఎత్తున జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలగాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీలో చేరాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో మూడు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి భారతదేశాన్ని అగ్రరాజ్యాలతో సమాన స్థాయిగా తీసుకువెళ్లిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రానున్న రోజుల్లో మాధవ్ అన్ని విధాల పార్టీకి సముచిత స్థానం కల్పించి అన్ని రాష్ట్రాలలో ఏపీకి ఒక ప్రాధాన్యత తీసుకువస్తారన్నారు. నీతి,నిజాయితీ,విలువలు కలిగిన పార్టీగా బిజెపి నడు-స్తుందని ప్రతి కార్యకర్తకు ప్రాముఖ్యత కలగాలంటే బిజెపితోనే సాధ్యపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 14 నెలలలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించి రాష్ట్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బంగారు బాబు,ఇస్క సునీల్, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, కొట్ర రామకృష్ణ, జగన్నాథ శాస్త్రి, కాట్రగడ్డ శ్రీనివాసరావు మణి యాదవ్,కొండారెడ్డి అనిల్, బాబు నాగేంద్ర, తిలక్, బి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
2 ఆగస్టు 2025


# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు శరవేగంగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్)** :ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో అర్హులైన 21 మంది లబ్ధిదారులకు 7 లక్షల 35 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మన ప్రాంతంలో అనేక మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు..

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికీ మట్టి కొరత లేకుండా చూడాలి....

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి మట్టి కొరత లేకుండా చూడాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేసుకుని ఈ దసరా వరకు గృహప్రవేశం చెయ్యాలని లబ్ధిదారులకు సూచించారు.

### కార్యకర్తలతో కలిసి చాయ్ తగిన విప్

మల్యాల గ్రామంలో కార్యకర్తలతో కలిసి తేనేటివిందు సేవించారు. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై చర్చించారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను విప్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# నకిలీ నోటరీ సృష్టించి ప్లాట్లు అమ్ముతున్న ముఠా అరెస్టు



### ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేయడమే వీరి పని

**శంషాబాద్, ఆగస్టు 01, (నేటి సాక్షి )** :రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన మన్నే ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి తన సహచరులు కొమ్మ వెంకటేష్, సర్ఫరాజ్, ముస్తఫా అలీ లతో కలిసి మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను తనకు అమ్మినట్లు నకిలీ నోటరీలు సృష్టించి, వాటిని నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ ద్వారా నిజం అని చూపించి మోసం చేయాలని కుట్ర పన్నాడు ప్రధాన నిందితుడు మన్నే ప్రవీణ్ కుమార్ తన వద్ద ఉన్న మూసా సంతకాలు ఉన్న రెండు 100 స్టాంప్ పేపర్లను ఉపయోగించి, ప్లాట్లను తన పేరుపై నకిలీ సేల్ డీడ్ లు రూపొందించాడు నోటరీ కోసం ఒక అడ్వొకేట్ స్టాంప్‌ను నకిలీగా తయారు చేశాడు నకిలీ డాక్యుమెంట్లకు జిల్లా రిజిస్ట్రార్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకం స్టాంప్ ఫోర్జరీ చేసి, హమీద్ అనే వ్యక్తి ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ సర్టిఫికేట్లు తీసుకున్నారు. ఈ నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లను ఇతరులకు అమ్మాలని ప్రయత్నించగా, అసలైన కొనుగోలుదారులు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నకిలీ ప్లాట్ లావాదేవీలకు సంబంధించి నిందితులపై కేస్ నమోదు చేసి జుడీష్యల్ రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరు పరిచారని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్ఐ, సాదత్ అలీ ఇతర సిబ్బంది ని అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 1** :నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో బేస్మెంట్ లెవెల్ కంప్లీట్ అయిన ఇందిరమ్మన్న లబ్ధిదారులన బల్ల వెంకటమ్మకు కోటకొండ గ్రామం స్పెషల్ ఆఫీసర్ రాములు చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్కు ను ఇవ్వడం జరిగిందని అన్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలోని మిగతా లబ్ధిదారు త్వరగా వారి ఇంటి నీ పూర్తిచేస్తే వారికి కూడా చెక్కులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కోటకొండ తాజా మాజీ ప్రజాప్రతినిధులు జయలక్ష్మి కెంచె శ్రీను వెంకట్ రాములు గౌడ్ . మాజీ వార్డ్ నెంబర్ శాఖ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ రావ్ . సిపిఎం పార్టీ నాయకులు బాలప్ప. దస్తప్ప . బిల్ కలెక్టర్ నరసింహ ఏఎన్ఎం అనురాధ అంజమ్మ నరసమ్మ కృష్ణవేణి కల్పనా వెంకటేశ్వరి జయలక్ష్మి. అంగన్వాడీ టీచర్స్ బుగ్గమ్మ రుక్మిణి అంజమ్మ వెంకట్ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సంచలనాత్మక కేసును ఛేదించిన బాపట్ల జిల్లా పోలీసులు

- రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులు అరెస్టు
- పోలీస్ సిబ్బంది ,కానిస్టేబుల్ లకు అభినందించిన జిల్లా ఎస్పీ



**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా) ఆగస్టు 01 :** దేశ వ్యాప్తంగా కార్యకలాపాలు సాగిస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠాను బాపట్ల జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. పర్యాటక ప్రాంతాలు, దేవస్థానాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి ప్రజలను మోసం చేసిన కేసులో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులు అరెస్టు బాపట్ల జిల్లా సూర్యలంకలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ APTDC నిర్వహిస్తున్న హరిత రిసార్ట్స్‌కి సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్‌ను రూపొందించి, పర్యాటకులను మోసం చేస్తున్న నిందితులు అరెస్టు చేశారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం TTD, శ్రీశైలం దేవస్థానం AP మరియు త్రయంబకేశ్వర్ దేవస్థానం (మహారాష్ట్ర) పేర్లతో నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భక్తులను మోసం చేశారు. రాజస్థాన్‌లోని పహారి పోలీస్ స్టేషన్ మరియు జుహేరా పోలీస్ స్టేషన్‌లలో కూడా ఈ ముఠాపై కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో మొత్తం 127 ఫిర్యాదులు నమోదయ్యాయి. బాపట్ల సూర్యలంక హరిత రిసార్ట్స్ మేనేజర్ జి. అశోక్ చేసిన ఫిర్యాదులో అనే నకిలీ వెబ్‌సైట్ ద్వారా పర్యాటకులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో జూన్ 16, 2024న బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం: 110/2024 క్రింద 420 IPC మరియు IT యాక్ట్ 66-D సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఐపీఎస్ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఒక బృందంలో బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఉన్నారు. మరొక బృందానికి ఐటీ కోర్ టీం SI నయాబ్ రసూల్ నాయకత్వం వహించారు. ఈ ముఠా దేశవ్యాప్తంగా పర్యాటక మరియు దేవస్థానాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి ప్రజలను మోసం చేస్తుండగా, NCRP మరియు సమన్వయా పోర్టల్ల సహాయంతో వారి బ్యాంకు వివరాలు పరిశీలించగా, మొత్తం 127 సైబర్ క్రైమ్ ఫిర్యాదులు దాఖలయ్యాయని తేలింది. మొత్తం రూ.46 లక్షల వరకు మోసం చేశారు.

### అరెస్టు వివరాలు:

ఎస్పీ ఆదేశాల మేరకు బృందం రాజస్థాన్‌లోని దిగ్ జిల్లాలోని సహసన్ ప్రాంతానికి వెళ్లి, జూలై 23, 2025, సాయంత్రం 7:30 గంటలకు నిందితులను అరెస్టు చేశారు. పరంజీత్ వద్ద నుండి OPPO F27 PRO 5G మొబైల్ ఫోన్ రెండు సిమ్ కార్డులతో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ACJM-II కోర్ట్, కామన్ నందు ముద్దాయిలను హాజరు పరిచి ట్రాన్సిట్ రిమాండ్ ద్వారా గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. నిందితులను ఆగస్టు 1, 2 తేదీల్లో పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారణ చేయనున్నారు.

### ప్రజలకు హెచ్చరిక:

జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ప్రజలను అప్రమత్తం చేస్తూ, నకిలీ వెబ్‌సైట్లు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు పోలీస్ శాఖ ద్వారా నిర్వహించబడుతున్నాయి. సైబర్ మోసాలకు బలైన వారు టోల్ ఫ్రీ నంబర్ 1930 లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయగలరూ. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ తుషార్ దూడీ, IPS, బాపట్ల IT సైబర్ కోర్ టీం మరియు రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులకు ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతులు అందించారు. ఎస్.కె. నయాబ్ రసూల్,టి. శ్రీకాంత్, డి. సురేశ్, కె. రాము,బి.ఎస్.ఆర్. ప్రసాద్, ఐ. కీర్తి తబితా,కె. శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. సుబ్బ రాజు, వి. రమేశ్, కె. నాగరాజు, కె. బుజ్జి రాజు పాల్గొన్నారు.

# ఎన్నో రోజుల కల...

### సాకారమవుతున్న వేల



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన యువకుల కోరికమేరకు అతి తక్కువ సమయంలోనే 7ఎకరాలు క్రీడా స్థలానికి కేటాయించి, క్రీడా స్థలానికి సంబందించిన ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలీజేస్తూ,మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ లో యువకులు మంత్రి చిత్రపటానికి పాల అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గురిజల బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, చెవులమద్ది వినోద్, విజయ్, మహిపాల్, మహేష్, హరీష్,రమేష్, వెంకటేష్ మరియు మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 1** :ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియమాకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా కె. విజయ్ కుమార్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం 2025-26 విద్యాసంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న వాణిజ్య శాస్త్రం, (01), గణిత శాస్త్రం (01), పోస్టులకు సంబంధించి అతిథి అధ్యాపకుల నియామకాలు ది 5-8-2025 నాడు ఉ.10.30 గంటల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నందు డెమో, ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు 50% మార్కులు కలిగి ఉండాలని, నెట్/సెట్/ పిహెచ్‌డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. బోధన అనుభవానికి (సరైన ధృవపత్రాలు గలవారికి) ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 4-8-2025 సాయంత్రం నాలుగు గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జత చేసిన అప్లికేషన్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కార్యాలయంలో సమర్పించగలరు.

# అంగన్వాడీ టీచర్లకు తల్లులకు అవగాహన



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోత్తునూరు గ్రామంలో శుక్రవారం రోజున తల్లిపాల వారోత్సవాలపై సెక్టర్ లెవెల్లో అంగన్వాడీ టీచర్లకు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాల ప్రాముఖ్యతను ఏ విధంగా పిల్లలకు గంటలోపు మురుపాలు పట్టించాలి అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగింది ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే తల్లిపాల ప్రాముఖ్యత కార్యక్రమాలకు అందరికీ అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి సూపర్వైజర్ జ్యోతి పోషణ అభియాన్ బీసీ లక్ష్మణ్ అంగన్వాడి టీచర్లు తల్లులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

### తిరుపతి రూరల్ మండలం తహసిల్దార్ రామాంజుల నాయక్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్.. అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేస్తామని తిరుపతి రూరల్ మండలం తహసిల్దార్ రామాంజుల నాయక్ హెచ్చరించారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 481 లో 58 సెంట్లు కొంతమంది ఆక్రమించి నిర్మాణాలు చేపట్టగా, స్థానికులు రెవిన్యూ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే రెవిన్యూ సిబ్బంది స్పందించి ఆక్రమణ నిర్మాణాలను అడ్డుకున్నారు ప్రభుత్వ భూములల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## పత్తి పంటను పరిశీలించిన ఏఓ వాణి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 1:** కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రియర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీకృష్ణ , సాయిరాం, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమంగా నిల్వచేసిన, రవాణా చేసిన కఠిన చర్యలు

రుద్రంగి మండల ఎస్సై శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని రుద్రంగి మండల ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రుద్రంగి మండలం మానాల ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ఎస్సై శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వెలుగు ఏపీఎంగా ప్రవీణ్ బాధ్యతలు స్వీకరణ



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి మండల వెలుగు శాఖ ఏపీఎంగా పనిచేసిన ఉమారాణి కోటపల్లి బదిలీ అయిన నేపధ్యంలో ఆమె స్థానంలో శుక్రవారం ప్రవీణ్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఏపీఎంను మండల సమాఖ్య కార్యదర్శి ఇప్ప శ్యామల, ఐకెపి సీసీలు శివరాం, రాజారం, శ్రీధర్, స్వాగతం పలికారు.వీరితో వీఓఏలు హమీద్,వెంకటి,సత్యం,తిరుపతి,అశోక్ సిబ్బంది ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో కాథలిక్ సన్యాసినుల అరెస్ట్ అన్యాయం

- హెూప్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ తీవ్రంగా ఖండిస్తుంది
- డాక్టర్ లకావత్ పీటర్ నాయక్



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 1:**ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు కాథలిక్ సన్యాసినుల అన్యాయ అరెస్ట్ ను హెూప్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ అరెస్టులు నిరాధార ఆరోపణలపై ఆధారపడినవి. ఇవి మతపరమైన బెదిరింపులు, రాజ్యాంగ హామీ ఇచ్చిన మత స్వేచ్ఛకు విరుద్ధం" అని బిషప్ డా. పీటర్ నాయక్ లకావత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి తక్షణ డిమాండ్లు చేశారు. సన్యాసినులపై ఉన్న అన్ని తప్పుడు ఆరోపణలను వెంటనే ఉపసంహరించాలి.వారిని బేషరతుగా విడుదల చేసి, భద్రత గౌరవాన్ని నిర్ధారించాలి. మైనారిటీలను వేధించడానికి చట్ట వ్యవస్థను దుర్వినియోగం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. మత స్వేచ్ఛ ప్రాథమిక హక్కులను రక్షించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత.

### సంఘీభావానికి పిలుపు :

ఛత్తీస్‌గఢ్‌లోని కాథలిక్ చర్చి మొత్తం క్రైస్తవ సమాజంతో సంఘీభావంతో నిలుస్తున్నాము అని తెలిపారు. అన్ని పౌర సమాజ సంస్థలు, మానవ హక్కుల సంస్థలు తోటి పౌరులు లక్ష్యంగా చేసుకున్న మతపరమైన హింసకు వ్యతిరేకంగా స్వరం వినిపించాలి అని పేర్కొన్నారు.భారతదేశంలో శాంతి, సామరస్యం మత స్వేచ్ఛ కోసం మేము ఐక్యంగా నిలబడతాము అన్నారు.

# ప్రజల గుండెల్లో కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది



- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరుదయాకర్ రెడ్డి

**నేటి సాక్షి పాలేరు,ఆగస్ట్ 1 :**పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటి నుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా వచ్చిన వారికి కండువా కప్పి దయాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ అని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో తిప్పట్ల శ్రీను, సారిక నాగరాజు, తాళ్ళ భద్రం, బట్టు సత్యనారాయణ, బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి, తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు. ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్, గంగుల గోపి, పల్లెబోయిన వీరబాబు, బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కొత్తగా వచ్చిన వారిని స్వాగతించారు.

# వికలాంగుల వృద్ధుల పింఛన్ వెంటనే పెంచాలి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదునూరి రఘు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలో వికలాంగుల పెన్షన్ రూ 6000 కు పెంచాలని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికుల పెన్షన్ రూ 4000 కు పెంచాలని, అలాగే పూర్తి స్థాయి కండరాల క్షణిత కలిగిన వారికి రూ 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేత పెన్షన్ దారుల మహా గర్జన చలో హైదరాబాద్ విజయవంతం చేయడ నీకై ఈనెల 7 తారీఖున హనుమకొండ జిల్లా కేంద్రం ఎం టిఆర్ గార్డెన్ జరుగు సన్నాక సభకు విచ్చేస్తున్న మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఈరోజు 10 గంటలకు వికలాంగుల చేయూత పెన్షన్ దారులతో సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగింది .అనంతరం పెంచికలపేట గ్రామ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కమిటీలు నియమించడం జరిగినది .

### వికలాంగుల కమిటీ

అధ్యక్షులు జిల్లపెల్లి శేఖరయ్య, ప్రధాన కార్యదర్శి మందపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు మంగ మ్మల్లయ్య, కార్యదర్శి ముదిగిరి రూప, కోశాధికారి పూలం రాజగోపాల్ రెడ్డి,

### చేయూత పెన్షన్ దారుల కమిటీ

అధ్యక్షులుకోలగాని మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి కుండే లక్ష్మి, ఉపాధ్యక్షులు కందగట్ల సుదర్శన్, కార్యదర్శి ముదిగిరి ఐలు మల్లు, సహాయ కార్యదర్శి మంగ రజిత, కోశాధికారి మందపల్లి ప్రమీల,

### వితంతుల కమిటీ

అధ్యక్షులు బిట్ల విజయ ప్రధాన కార్యదర్శి మండల లక్ష్మి, ఉపాధ్యక్షులు మండల కోమల . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు సిలువేరు ప్రవీణ్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు నాయకులు అర్షం సుధాకర్ మాదిగ, మందపల్లి భాస్కర్ మాదిగ, మందపల్లి మధుకర్ మాదిగ, మందపల్లి ప్రభాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ప్రతీ హామీని అమలు చేస్తుంది

- రేపు రైతుల ఖాతాల్లో తొలి విడత డబ్బులు జమ చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,(దర్శి) ఆగస్టు 01 :** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. శనివారం జరగనున్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను సహచర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా. గొట్టిపాటి లక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హెలిపాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూడా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచినట్లు గుర్తు చేశారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేశామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేడు రాష్ట్రవ్యాప్తంగా స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా లక్ష వితంతు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం రూ.7,000 చొప్పున జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
2 ఆగస్టు 2025




# మమ్మల్ని వెంటనే గృహ నిర్మాణ శాఖలోకి తీసుకోండి



- ప్రణాళిక చైర్మన్ ని కలిసిన హౌసింగ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

**నేటి సాక్షి ఆత్మకూరు :** ఈరోజు ప్రజాభవన్లో ప్రణాళిక సంఘం, చైర్మన్ డాక్టర్ చిన్న రెడ్డి ని కలిసినాము వారికి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మేడం మిమ్మల్ని కలవమని చెప్పినారు అని సార్ కు వివరించినాము వారు మీ సమస్య నాకు మేడం గారు తెలియపరిచినారు ఒకే అని మన %వీణ% గౌతమ్ గారికి మన సమస్య గురించి వివరించి వీరిని తొందరగా మీకు అవసరం ఉన్నంతవరకు వీళ్లను తీసుకోమని తెలియపరిచినారు. నాకు మేడం గారు చెప్పినారని వివరించినారు దానికి ఆయన ఒకే సార్ అని వారిని నా ఆఫీసుకు రమ్మనమని తెలియపరిచినారు మేము లుబనా సర్వత్, ఉట్ల వరప్రసాద్ గార్లను మన ఎండీ దగ్గరికి తీసుకుపోయి మన సమస్యను వివరించినాము వారు సానుకూలంగా స్పందించి మొదటగా డిప్లమా, బీటెక్, ఉన్నవాళ్లను తొందరగా పరిష్కారం చేస్తామని తెలియపరిచినారు. మిగతా వాళ్ళ పరిస్థితి ఏంటి అని అడిగినారు వారు మీరు తొందరగా మినిస్టర్ తోని వీళ్ళని తీసుకోమని చెప్పమని అన్నారు మేము ఆ సమస్యను తొందరగా పరిష్కారం చేస్తామని తెలియ పరిచినారు. వీరు మీకు ఎంతమంది అవసరం ఉంటే అంతా తీసుకొని మిగతా వాళ్ళను వేరే డిపార్ట్మెంట్ కు రాయగలరని విజ్ఞప్తి చేసినారు. వారు కూడా ఒకే అని చెప్పినారు మేము రేపు మినిస్టర్ ను కలిసి అందర్నీ గృహ నిర్మాణ శాఖలో సర్దుబాటు చేయాలని కోరామని తెలిపారు

# "యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్...విద్యుత్ స్టార్ట్"

- ప్రారంభం చేసి, జాతికి అంకితం చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని స్టేజ్ యూనిట్-1 ను శుక్రవారంరాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ లు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ మరియు ఇంధన వనరుల శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రారంభించారు. వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ ను ప్రారంభం చేసి, జాతికి అంకితం చేశారు. అనంతరం రూ.970 కోట్ల రూపాయలతో వైటిపిఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా కింద మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ, నిర్దేశించిన సమయంలోగా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు. సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటిపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల, ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రహదారుల పూర్తికి ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్ల లో పాటించే ప్రోటోకాల్ ను పై చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటిపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.వైటీపీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వైటిపిఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి- 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు, పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి, జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 1 :** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. పాఠశాలలో 1979-80 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఈ క్రీడా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా సామాగ్రి తో పాటు క్రికెట్ కిట్స్, క్యారం బోర్డ్స్, చెస్ బోర్డ్స్, వాలీబాల్స్, రింగ్ బాల్స్ మరియు క్రీడాకారులకు డ్రెస్ మెటీరియల్స్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరేష్, జలంధర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు గ్రామస్తులు జిల్లా సగర సంగం ఉపాధ్యక్షుడు ఆర్.సి .శ్రీనివాస్ సాగర్, ఆర్.సురేష్, విజయ్ కుమార్, రాజగోపాల్ రెడ్డి, నాగిరెడ్డి,




చంద్రారెడ్డిలతోపాటు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాక్షి కతనానికి స్పందన



**నేటి సాక్షి, కొడిమ్యాల ఆగస్టు 1 శుక్రవారం :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంత పడడంతో ఇన్ని రోజులు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేటి సాక్షిలో రాసిన కథనానికి స్పందించి దానికి సంబంధించిన అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేశారు. మరమ్మత్తులు చేసిన అధికారులకు ప్రయాణికులు ప్రజలు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాత..! సుకిభవ..!!

-1561 రోజులుగా పేదలకు అన్నదానం కార్యక్రమం




**నేటి సాక్షి ప్రతినిధి వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1561 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.శుక్రవారం అన్న దాతలుగా మనుమరాలు పుట్టినరోజు సందర్భంగా సురుకొంటి గగారెడ్డి లలిత దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళు ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, తోట రాజు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ఘోర రోడ్డు ప్రమాదం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి బైక్ పై వెళు ్తన్న యువకుడిని అతివేగంతో వస్తున్న లారీ వెనుక ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో శుక్రవారం రోజు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన తునికి శ్రీను (28) అనే యువకుడు బైకు పై జగిత్యాల వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో శంకరావు పేట క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి అతివేగంతో వస్తున్న లారీ శ్రీను బైకును వెనుక నుంచి ఢీకొనడంతో లారీ చక్రాల కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## కార్యకర్త కుటుంబాని పరామర్శించిన కోనేరు కోనప్ప



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 1:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్ల పెంచికలపేట మండలంలో కోనేరు కోనప్ప వీరాభిమాని చింతపూరి సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ.చింతపూరి సత్తయ్య ఇద్దరి కుతుర్ల చదువు బాధ్యత తానే చూసుకుంటానని హామీ.వారి కుటుంబ సభ్యులకు 6 నెలల సరిపడా నిత్యావసర సరుకులు అందజేస్తాని హామీ ఇచ్చిన కోనేరు కోనప్పపెంచికల్పేట్ మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన కోనేరు వీరాభిమాని చింతపూరి సత్తయ్య ఇటీవలే స్వర్గస్తులైనరు, విషయం తెలుసుకున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నేడు వారి కుటుంబాన్నీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, కార్యకర్త సత్తయ్య తో అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పెంచికలపేట మండల మీరు అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు